# పత్రికా ప్రకటన

తేది.31.07.2017.

## రాత్రి సమయంలో ఇళ్ళ దొంగతనాలకు పాల్పడిన నిందితుడి అరెస్ట్

### *మొత్తం సుమారు రూ.1.10 లక్షల వేల విలువైన చోరీ సొత్తు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.30.07.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి ఎన్.టి.ఆర్.కాంప్లెక్స్ ఎదురుగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ది.24.07.2017న తెల్లవారు జామున పటమట పోలీస్‌స్టేషన్ పరిధి నందు భాగయ్య బజార్ మరియు అదే ప్రాంతంలో అచ్చమ్మ బజార్‌లో తలుపులు తీసి ఉన్న ఇళ్ళలోకి ప్రవేశించి దొంగతనాలు చేసినట్లు వెల్లడవడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి 32 గ్రాముల బంగారు గొలుసు, 4 సెల్‌ఫోన్‌లు మరియు ఒక చేతి గడియారం మొత్తం సుమారు రూ.1.10 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ మధురానగర్‌కు చెందిన గొల్లపల్లి సాంబశివరావు (21) పాత నేరస్థుడు. ఇళ్ళ దొంగతనాలకు సంబంధించి సాంబశివరావుపై గతంలో విజయవాడ పరిధిలో పలు కేసులు నమోదయ్యాయి. చెడు వ్యసనాలకు అలవాటుపడిన నిందితుడు సులభంగా డబ్బు సంపాదించేందుకు ఇళ్ళ దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నాడు. వెల్డింగ్ పని చేసే సాంబశివరావు వచ్చే ఆదాయం జల్సా కర్చులకు చాలకపోవడంతో రాత్రి సమయాల్లో పలు ప్రాంతాల్లో సంచరిస్తూ తలుపులు తీసి ఉన్న లేదా తలుపులు దగ్గరగా వేసి ఉన్న ఇళ్ళను గమనించి, ఇంట్లో యజమానులు ఉండగానే అలికిడి లేకుండా లోనికి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడతాడు. ఈ క్రమంలో ది.24.07.2017న తెల్లవారు జామున పటమట పోలీస్‌స్టేషన్ పరిధి నందు భాగయ్య బజార్ మరియు అదే ప్రాంతంలో అచ్చమ్మ బజార్‌లో తలుపులు తీసి ఉన్న ఇళ్ళలోకి ప్రవేశించి దొంగతనం చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.30.07.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి ఎన్.టి.ఆర్.కాంప్లెక్స్ ఎదురుగా అనుమానాస్పదంగా తిరుగుతున్న సాంబశివరావును అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి 32 గ్రాముల బంగారు గొలుసు, 4 సెల్‌ఫోన్‌లు మరియు ఒక చేతి గడియారం మొత్తం సుమారు రూ.1.10 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --